క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో చేరికలు



అనంతపల్లిలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

నల్లజర్ల: మండలంలోని అనంతపల్లి ఇందిరమ్మ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్తలు గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. 13వ వార్డు మెంబరు బోనుల సింగమ్మ,సేరేష్ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు తాడేపల్లి కృష్ణ, గెడ్డ దశరథ్, తంగెళ్ళ నాగు, మద్దా సుదర్శన్ వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు జాజుల దుర్గారావు వీరికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కలం సత్యనారాయణ, బళ్ళనాని, వలిరెడ్డి అర్జున్, ప్రత్తి మురళీ, బైరెడ్డి శ్రీనివాస్, అలుగోలు అబ్బులు, సచివాలయ కన్వీనర్లు ములగాల గోపి, మర్రెడ్డి రాజారావు, గొర్రెల సాంబశివ నాయుడు పాల్గొన్నారు.

మంత్రి వనితకు మద్దతుగా నాయకుల ప్రచారం



స్టాక్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ గోపాలపురం అసెంబ్లీ అభ్యర్థి, రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత, రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు మద్దతుగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పార్టీ శ్రేణులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీ శ్రేణులు ఓటర్ల ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్ల ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించి ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తానేటి వనిత, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. త్యాజంపూడి, గౌరీపట్నం, యాదవోలు, పల్లంట్ల, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరుగుతోంది. త్యాజంపూడిలో గ్రామ సచివాలయ మండల కన్వీనర్ కుసులూరి వెంకటసతీష్, యాదవోలులో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి సూర్యనారాయణ, సర్పంచ్ సున్నం వరప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు విస్సాకోడేటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.

తలారి పరామర్శ



నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న తలారి వెంకట్రావు

తాళ్లపూడి: బల్లిపాడుకు చెందిన మేకల కాపరి కవల నాగేశ్వరరావు రెండు రోజుల క్రితం పిడుగు పాటుకు మృతి చెందాడు. గురువారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, సర్పంచ్‌లు ఎల్లిన శివరామకృష్ణ, గండి రాంబాబు, మహిళా అధ్యక్షురాలు ముప్పిడి దమయంతి , నాయకులు గనిసెట్టి బంగారు రాజు, కొయ్యే దుర్గారావు తదితరులున్నారు.

ఆరు మోడల్ పోలింగ్ కేంద్రాలు

కొవ్వూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో మూడు మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. చాగల్లు గ్రామంలో ఎస్సీ పేటలో ఎంపీఈపీ పాఠశాలలోని 115, తాళ్లపూడిలో 22వ కేంద్రం, పట్టణంలో మున్సిపల్ హైస్కూల్‌లోని 74వ పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రాలుగా ప్రకటించారు. ఇటీవల కొత్త ఓటర్ల నమోదు సమయంలో అత్యధికంగా 45 మంది కొత్త ఓటర్లు చేరడంతో పట్టణంలోని శ్రీరామ కాలనీలోని ఎంపీఈపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన 73వ పోలింగ్ కేంద్రాన్ని యంగ్ ఓటర్స్ బూత్‌గా ప్రకటించారు. చాగల్లు మండలం మల్లవరం ఎంపీఈపీ పాఠశాలలో ఏర్పాటు చేసే 138 పోలింగ్ కేంద్రాన్ని ఫిజికల్లీ విత్ డిజేబుల్ కేంద్రంగా ప్రకటించారు. కలవలపల్లి గ్రామంలో 149 పీఎస్‌ను మహిళా మోడల్ పీఎస్‌గా ప్రకటించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

నిడదవోలు రూరల్: కోరుమామిడి గ్రామంలో పాము కాటుకు గురై వృద్ధుడు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్టు సమిశ్రగూడెం ఎస్సై రమేష్ తెలిపారు. కోరుమామిడికి చెందిన వృద్ధుడు గండెం వెంకటేషులు(80) ఈనెల 6వ తేదీన పొలంలో గడ్డి కోస్తుండగా పాముకాటు వేసింది. స్థానికులు ఆసుపత్రిలో చేర్చారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ వెంకటేషులు మృతి చెందినట్టు ఎస్సై పేర్కొన్నారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

నిడదవోలు: స్థానిక ఎస్ఈబీ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మద్యంవిక్రయిస్తున్న జొన్నాడ శ్రీనును అరెస్టు చేసి అతని నుంచి ఆరు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఈబీ సీఐ కె.వీరబ్రహ్మం తెలిపారు. ఎస్సై ఆర్.దొరబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచార తుఫ్యాన్

- ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్సార్ సీపీ
- అవినీతి మచ్చలేకపోవడం శ్రీనివాస్‌నాయుడుకి కలిసొచ్చే అంశం
- చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం
- దుర్గేష్‌కు కలిసిరాని కూటమి నేతలు
- క్షేత్రస్థాయిలోకి వెళ్లని గాజుగ్లాసు



ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీనివాస్‌నాయుడిని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు, ప్రజానీకం

నిడదవోలు: సార్వత్రిక ఎన్నికల ప్రచారం నియోజకవర్గంలో జోరందుకుంది. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీలు తమ ప్రచారాన్ని మమ్మురం చేశాయి. వీటిలో ఇతరుల కంటే వైఎస్సార్ సీపీ ముందంజలో ఉంది. నిడదవోలు నియోజకవర్గంలో ఫ్యాను గాలి జోరుగా వీస్తోంది. గెలుపే లక్ష్యంగా పరుగులు తీస్తోంది. ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పడుతున్నారు. దీంతో ఎటువంటి అవినీతి మరకలేని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాసనాయుడు విజయం ఖాయమనే చర్చ ప్రజల్లో వ్యక్తమవుతోంది. నిడదవోలు నియోజకవర్గంలో ఇంటింటికి తిరుగుతూ.. గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తన విజయానికి తోడ్పడాలంటూ విజ్ఞప్తి చేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రతి గడప నుంచి హారతులు పట్టి విజయతిలకం దిద్దుతున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు జేజేలు పలుకుతూ ఆయన వెంట సాగుతున్నారు.

మరోసారి అవకాశమిస్తే మరింత అభివృద్ధి

నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు చెబుతున్నారు. అలాగే కూటమి నేతలు కూడా ప్రచారం చేస్తున్నారు. కూటమీ కూడా వారి హామీలను తెలిజేస్తూ ముందుకు సాగుతున్నారు. తప్పుడు వాగ్దానాలతో ఏమార్చాలని చూస్తున్నారు. గడచిన ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలను పచ్చనేతలు అడ్డుకోవడంతో జరిగే పరిణమాలను ప్రజల్లో తీసుకెళ్లడంతో వైఎస్సార్ సీపీకి మైలేజ్ పెరిగింది. మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని శ్రీనివాస్‌నాయుడు హామీ ఇచ్చారు.

ప్రచారంలో జోరు

అధికార పార్టీ అయినా వైఎస్సార్ సీపీ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు, పుర పాలక చైర్మన్, వైస్ చైర్మన్లు, పార్టీశ్రేణులు ప్రచారంలో దూకుడు పెంచారు. ఇంటింటికీ వెళ్లి ఇప్పటి వరకు అమలు చేసిన పథకాలను వెల్లడిస్తూ ఓట్లనే అభ్యర్థిస్తున్నారు. వారితోపాటు అభిమానులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. మరోపక్క ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు తనయుడు వరుణ్ సాయి తనదైన శైలిలో క్యాడర్‌ను కలుపుకొంటూ మండుటెండలను సైతం లెక్కలేకుండా జనాలలో మమేకమవుతున్నారు. మరోపక్క వివిధ సంఘాల నాయకుల ఆత్మీయ సమ్మేళనాలను ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు నిర్వహిస్తూ అన్ని వర్గాలను కలుపుకుంటూ ముందుకు సాగుతున్నారు. అన్ని వర్గాల్లో ఎటువంటి అవినీతి మచ్చలేని మంచి నాయకుడిగా పేరు ఉండడంతో అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు కనిపిస్తోంది.

కలిసిరాని కూటమి నాయకులు

రాజమహేంద్రవరం రూరల్ టికెట్ ఆశించి భంగపడ్డ నిడదవోలు జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ ఇష్టం లేకపోయినా నిడదవోలు జనసేన అభ్యర్థిగా బరిలో నిలిచారు. మరోపక్క ఆయనకు టీడీపీ గ్రూపు రాజకీయాలతో దుర్గేష్‌కు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైకి మాత్రం విజయం మాదేనంటూ మాత్ పబ్లిసిటీ చేసుకుంటున్నారే తప్పా టీడీపీ నాయకులు, కేడర్ మాత్రం ఆయనకి కలిసిరావడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, మరో నేత కుందుల సత్యనారాయణ టీడీపీ టికెట్ ఆశించి నిరాశ చెందారు. వీరిద్దరి మధ్య ఆధిపత్య పోరు జోరుగా సాగింది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే బురుగుపల్లి శేషారావు వేలాది మంది కార్యకర్తలతో నిరసన ర్యాలీలు చేపట్టినా పొత్తుధర్మం అంటూ అధినేత చంద్రబాబు ఆయనకు టికెట్ నిరాకరించడంతో క్యాడర్‌లో అసంతృప్తి ఇంకా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో దుర్గేష్‌కు పూర్తి స్థాయిలో క్యాడర్ సహకరించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

కానరాని కందుల వర్గం

టీడీపీలో రెండు వర్గాల ఆధిపత్య పోరులో దుర్గేష్ ప్రచారంలో కుందుల సత్యనారాయణ వర్గం కనిపించకూడదని మాజీ ఎమ్మెల్యే శేషారావు హుకుం జారీ చేయడంతో కుందులతో పాటు అతని వర్గం సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో కుందుల సత్యనారాయణ వర్గం పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గానికి వెళ్లి అక్కడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామకృష్ణంరాజుకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించడం చర్చనీయాంశమైంది. టీడీపీ మధ్య నెలకొన్న రెండు వర్గాల గ్రూపు తగదాలతో జనసేన అభ్యర్థి దుర్గేష్ పరిస్థితి ఆది నుంచీ అడకత్తెరలో పోక చెక్కలాగా తయారైంది. మాజీ ఎమ్మెల్యే శేషారావు వర్గం కూడా అంటి ముట్టనట్టుగా ప్రచారంలో పాల్గొంటున్నారు. పైకి మాత్రం విజయం మాదేనంటూ ప్రచారం చేసుకుటున్నారు. మరోపక్క ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు కరోనా సమయంలో సైతం ప్రజలకు సేవలు అందించి ప్రజాభిమానాన్ని పొందారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యారు.

పరిచయంతోనే సరిపోతుంది

టీడీపీలో రెండు వర్గాల కుమ్ములాటలు ఒకవైపు ఉంటే మరోవైపు దుర్గేష్ నిడదవోలు వచ్చి తనను తాను పరిచయం చేసుకోవడంలోనే సమయం అంతా వృథా అయ్యింది. నియోజకవర్గంలో అంతంత మాత్రంగా ఉన్న జనసేన, బీజేపీ కేడర్‌ను కలుపుకుంటూ ముందుకు వెళ్లినా క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇంకా దుర్గేష్ చేరువుకాలేదు. అందులోనూ దుర్గేష్ నాన్‌లోకల్ కావడంతో ప్రజలు ఆసక్తి చూపడంలేదనే చెప్పాలి. ఓ పక్క సంక్షేమ పథకాలు, మరోపక్క అభివృద్ధి కనిపించడంతో టీడీపీ సూపర్ సిక్స్ హామీలను ప్రజలు ఎవరూ నమ్మకపోవడం, వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం ఎంపీ సీటును బీసీ అయిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు కేటాయించడంతో వైఎస్సార్ సీపీపై బీసీలంతా సానుకూలంగా ఉన్నారు. దీంతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయం తథ్యమని అందరూ భావిస్తున్నారు.

బీసీలకు రాజ్యాధికారం ఇచ్చింది వైఎస్సార్ సీపీనే..

- రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత



యాదవ మహాసభ సమ్మేళనంలో మాట్లాడుతున్న తానేటి వనిత, చిత్రంలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్

దేవరపల్లి: రాజకీయంగా వెనుకబడి ఉన్న బీసీలను గుర్తించి అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో అత్యధిక సీట్లు కేటాయించి రాజ్యాధికారం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర హోం శాఖ, వైఎస్సార్ సీపీ గోపాలపురం అసెంబ్లీ అభ్యర్థి తానేటి వనిత తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ గోపాలపురం నియోజకవర్గం యాదవుల ఆత్మీయ సమ్మేళనం గురువారం దేవరపల్లి మండలం యర్నగూడెంలోని ఆర్ కన్వెన్షన్ హాల్లో జిల్లా అధ్యక్షుడు చవల సూర్యచంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమ్మేళనంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీల్లో యాదవులను జగనన్న గుర్తించి రాజ్యసభలో రెండు స్థానాలు కేటాయించినట్టు ఆమె తెలిపారు. మహిళా సాధికారత సాధించడానికి సంక్షేమ పథకాలను మహిళల పేరున అందిస్తున్నట్టు ఆమె తెలిపారు. సంక్షేమ పథకాల అమలు వల్ల రాష్ట్ర అప్పుల పాలవుతుందని గగ్గోలు పెడుతున్న ప్రతిపక్షాలు చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ఏ విధంగా అమలు చేస్తారని ఆమె ప్రశ్నించారు. జగనన్న పథకాలను పేరు మార్చి చంద్రబాబు సూపర్ సిక్స్ అని పేరు పెట్టి మేనిఫెస్టో తయారు చేసినట్టు ఆమె చెప్పారు. జనన్న ఐదేళ్ల పాలనలో అవినీతి మరకలేదని ఆమె తెలిపారు. టీడీపీ కూటమిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేస్తారో చెప్పే ధైర్యం టీడీపీ కూటమికి లేదని ఆమె అన్నారు. లాండ్ టైట్లింగ్ యాక్టుపై టీడీపీ మిత్రపక్షాలు అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నాయని, అటువంటి యాక్టు లేదని, తీసుకు వచ్చే ప్రయత్నం కూడా లేదన్నారు. విషబీజాలు నాటడంలో టీడీపీకి వెన్నతో పెట్టిన విద్య అని ఆమె అన్నారు. జగనన్న భూములు ఇచ్చేవాడేకాని, లాక్కొనేవాడు కాదని ఆమె తెలిపారు. యాదవుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి జగనన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఆమె కోరారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 48 అసెంబ్లీ, 11 ఎంపీ సీట్లు కేటాయించారని, బీసీలకు పార్లమెంట్‌లో అడుగుపెట్టే అవకాశం కల్పించిన ఘనత జగనన్నకు దక్కుతుందని ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చవల సూర్యచంద్రరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 42 వేల మంది యాదవులు ఉన్నారని, ప్రతి నియోజకవర్గంలో యాదవ కల్యాణ మండపాల నిర్మాణానికి స్థలం, నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. బీసీలను గుర్తించి జగనన్నకు అండగా ఉండాలన్నారు. ఈ సమ్మేళనంలో రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, యాదవ సంఘం నాయకులు బత్రాజు నాగేశ్వరరావు, మద్దుల గంగరాజు, హనుమంతరావు, చవల భాస్కరరావు, నీలపాల శ్రీనివాస్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల మహిళా కన్వీనర్ కె.హైమావతి, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఓటుహక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న దిశ డీఎస్పీ ఆదినారాయణ

నిడదవోలు : ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవాలని రాజమహేంద్రవరం దిశ డీఎస్పీ ఆదినారాయణ అన్నారు. మండలంలోని తాళ్ల పాలెంలో గురువారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామస్తులకు ఎన్నికలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా ఎటువంటి వివాదాలు, గొడవలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. నిడదవోలు ఇన్‌చార్జి సీఐ పెద్దిబోయిన శ్రీనివాసరావు, పట్టణ ఎస్సై పి.అప్పారావు సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

వైఎస్సార్ సీపీ గోపాలపురం అభ్యర్థి తానేటి వనిత



సూర్యనారాయణపురంలో ప్రచారం చేస్తున్న తానేటి వనిత

దేవరపల్లి: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే ఈ నెల 13న జరగన్ను ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి జగనన్ను మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి, రాష్ట్ర హోం శాఖమంత్రి తానేటి వనిత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం దేవరపల్లి మండలం కురుకూరు, సూర్యనారాయణపురం, స్టాక్‌నగర్, గాంధీనగరం, బుచ్చియపాలెం, అచ్చియపాలెం, గౌరీపట్నం గ్రామాల్లో మంత్రి తానేటి వనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తులపై ఓటేసి గోపాలపురం ఎమ్మెల్యేగా తనను, రాజమహేంద్రవరం ఎంపీగా గూడూరి శ్రీనివాస్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, నియోజకవర్గ మహిళా కన్వీనర్ గారాపాటి రమాప్రభ, కరుకూరు ఎంపీటీసీ సభ్యుడు కరుటూరి నిత్యానందం, ఆచంట శ్రీనివాస్, నియోజకవర్గ అధికార ప్రతినిధి గడా జగదీష్, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ గడా రాంబాబు, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు మేడిబోయిన గంగరాజు, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఆచంట అనసూయ, ఎంపీటీసీ సభ్యురాలు విపర్తి చంద్ర, నియోజకవర్గ బూత్ కమిటీల కన్వీనర్ ఆచంట సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు టి.మహేంద్ర, గౌరీపట్నం సర్పంచ్ రాయి అన్నపూర్ణ, ఉప సర్పంచ్ ఆండ్రు రమేష్‌బాబు, సొసైటీ అధ్యక్షుడు జి. అచ్యుతారావు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాతకు పట్టం కట్టండి

నల్లజర్ల: ఎన్నికల్లో అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. గురువారం గ్రామానికి దూరంగా పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జాజుల దుర్గారావు, బంక అప్పారావు, ప్రత్తి మురళీ కృష్ణ, బళ్ళనాని, ప్రత్తి శ్రీనుబాబు, వలిరెడ్డి అర్జున్, చిట్లావెంకటేశ్వరావు, మర్రెడ్డి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం

నిడదవోలు రూరల్: మండలంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు గురువారం ప్రచారం ఉత్సాహంగా నిర్వహించారు. మండలంలోని కోరుపల్లి, సింగవరం, సమిశ్రగూడెం, విజ్జేశ్వరం, పురుషోత్తపల్లి గ్రామాల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు తిక్కా శ్రీనివాస్, ఎం.చంద్రశేఖర్, సొసైటీ అధ్యక్షులు యాళ్ల రామారావు, సుంకవల్లి శ్రీహరి, పార్టీ రాష్ట్ర నాయకులు ముళ్లపూడి శ్రీనివాస్‌కుమార్ చౌదరి, పులుమంతుల రామారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించండి



పసలపూడిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నిడదవోలు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు

ఉండ్రాజవరం: ప్రజల సంక్షేమం, అభివృద్ధిని చూసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే, నిడదవోలు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు కోరారు. ఉండ్రాజవరంలో ముత్యాలమ్మ పేట, రజకుల పేట, కొబ్బరి తోట, కొత్తపేట, నిమ్మతోట, జగనన్న కాలనీలతో పాటు మండలంలో పసలపూడి, సూర్యారావు పాలెం గ్రామాల్లో గురువారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాదయాత్ర చేసిన సమయంలో పేదల సమస్యలను స్వయంగా తెలుసుకుని నవరత్న పథకాలను అమలు చేశారన్నారు. అధికారం కోసం పాకులాడుతున్న చంద్రబాబు ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఆచరణ సాధ్యం కాని హామీలతో మరోసారి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకు వేసి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి శ్రీనివాసరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, మండల వైస్ ఎంపీపీ నరహరిశెట్టి సరోజ, సర్పంచ్ మెండే వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యుడు గాడి కృష్ణ ఫర్, సొసైటీ అధ్యక్షుడు చామర్తి తమ్మిరాజు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ షాజహాన్, సర్పంచ్ కట్టా లక్ష్మీ, ఎంపీటీసీ సభ్యురాలు కట్టా విజయలక్ష్మి, కోడూరి లక్ష్మణరావు, గుల్లపల్లి ఉదయ భాస్కరరావు, కోటిపల్లి గణపతి, సుంకర చిన్ని, దిద్దుపూడి విశ్వనాథం, సుంకర నాని, అంపా శ్రీరామూర్తి, కోడూరి రమేష్, తోర్లపాటి జయంత్ తదితరులు పాల్గొన్నారు.